# లోగుట్టు

## కె.కె. రఘునందన

ఆఫీసు నుండి ఇంటికి చేరి శుభ్రంగా స్నానపానాదులు కానిస్తే కాని నోరు విప్పడు ప్రభురాం ఈలోగా కుక్కల్లా ఎల్లలెంత కొట్లాడుకున్నా పెళ్లాం ఎన్ని ప్రశ్నలడిగి వేదిస్తున్నా సరే ఏదీ పట్టనట్టు ఉదాసీనం వహిస్తాడు

అసలు సమాధానం యివ్వాలంటే పరమ చిరాకు తనకి ఒంటి మీద నీళ్ళు నోట్లో కాఫీ పడితేకాని అతని ఒంటికి స్పృహ రాదు

కాని ఆ రోజు మాత్రం ప్రభురాం దిన చర్యకి విరుద్ధంగా జరిగింది ఆఫీసు నుండి యింటి గడప త్రొక్కటంతోటే భార్యామణి భ్రమరాంబ వేసిన ప్రశ్నకి ఒక్కసారి త్రుళ్ళిపడ్డాడు

ఆమె అడిగిన ప్రశ్న ఏమండీ! పుట్టింటికి వెళ్ళాను చాలా కాలమైంది మా వాళ్ళందర్నీ చూసి పెళ్ళయినాక అసలు పుట్టింటి మొహమే చూడలేదు పాపం నాన్న అమ్మ నిన్న రాత్రంతా కల్లోనే వున్నారు పెళ్ళి కానంత కాలం నేను మా నాన్నకి కిల్లీలు ప్రకాశం కొట్లోంచి పేపరు మార్వాడి కొట్లోంచి తెచ్చిచ్చేదాన్ని అమ్మకి వంటలో సాయపడేదాన్ని! చెల్లెలికి హోం వర్కులో సాయం చేసేదాన్ని వాళ్ళంతా యిప్పుడెలా వున్నారో అప్పుడే సంవత్సరం అయింది చూసి ఏమండి ఎలాగైనా వెళ్తానండీ!

ఆమె అడిగిన దానికి ఏమని జవాబు చెప్పాలో తెలీక చాలాసేపు కొట్టుమిట్టాడాడు ప్రభురాంకి యిష్టం లేని ప్రశ్న ఎవరైనా వేస్తే ఒక పట్టాన సమాధానం యివ్వడు సరి కదా అతని గుండెంతా అలజడి రేగుతుంది ముఖం చెమట పట్టేస్తుంది జరగరాని ఘోరం ఏదో జరుగుతున్నట్టుగా మనిషి విపరీతంగా తల్లడిల్లిపోతాడు

అప్పుడు కూడా సరిగ్గా అలాగే అయిపోయాడు ప్రభురాం లోగడ చాలాసార్లు మామగారి పిలుపు మేర ప్రతి పండక్కి వెళ్ళి వస్తుండటం వాళ్ళు యిచ్చిన కానుకల్ని మోసుకొస్తుండటం జరుగుతోంది

అయితే ఏడాది క్రితం నుండి పండుగలకి పబ్బాలకి వెళ్ళడాన్ని పూర్ణబిందువు పెట్టేసాడు అప్పుడప్పుడు మామగారు కూతుర్ని పంపమని శతధా చెప్పినా తనేదో సర్ది చెప్పి పంపేసే వాడు తప్ప భ్రమరాంబని మాత్రం పంపేవాడు కాదు

కాని ఇప్పుడేమో భ్రమరాంబ యిట్టా పుట్టింటికి వెళ్ళాలని బృహత్తర పథకం వేస్తూంది

భార్య పుట్టింటికి వెళ్తే తన పాట్లు బ్రహ్మ దేముడికెరుక!

హోటల్ తిండి తింటూ రుచికరమైన వంటలకి వాచిపోవాల్సిన రోజు రావటమే కాక ఒంట్లో నలతలు రేగుతాయి

లేస్తూనే భార్య అందించే కమ్మటి బెడ్ కాఫీ కరువై పోతుంది

ప్రస్తుతం చదువులో ముందంజ వేస్తున్న ఎల్లలు అధిక స్వేచ్ఛ లభించి క్రమ శిక్షణ మరచిపోతారు


వీటన్నిటి వల్ల తనెంత వ్యయప్రయాసలకి లోను కావలసి వస్తుంది

పెళ్లాం ముగ్గురు ఎల్లలని హైదరాబాద్ పంపాలంటే రైలు ఛార్జీలు దారి ఖర్చులు నిమిత్తం ఎలా లేదన్నా అయిదొందలు అయిపోవటం ఖాయం

అంతే కాక మరదలు మాణిక్యానికి ఓ చీరైనా పంపించకపోతే తన పరువు పోతుంది కక్కుర్తి వాడని ఆడిపోస్తారంతా!

ఇన్ని ఆలోచించిన మీదట భ్రమరాంబ పుట్టింటికి వెళ్ళటం తను కష్టాలు పాలు కావటంగా భావించాడు ప్రభురాం

భర్త మౌనం భరించలేక అతనికి వినిపించిందో లేదోనని ఈసారి గట్టిగా అడిగింది ఏమండోయ్! మీకసలు ఏమైనా ఈ యిల్లాలి మాటలు



వినిపిస్తున్నాయా లేక మీ ఆఫీసులో ఏ అమ్మాయి గురించైనా అందంగా కలలు కంటున్నారా? లేకపోతే ఏంటండీ? నేను పుట్టింటికి వెళ్ళి మా వాళ్ళని చూసి రావాలని వుందని చెవినిల్లు కట్టుకుని చెబుతున్నా మీరేదో పరద్యానంగా వున్నారు చెప్పండి వెళ్ళమంటారా వద్దంటారా!

వద్దు తక్కున చెప్పేసాడు ప్రభురాం!

అంత నిష్కర్షగా వెంటనే మొహం మీదే చెప్పేస్తాడని ఊహించని భ్రమరాంబ గుడ్లు అప్పగించి చూస్తూండిపోయింది

భర్తని తను ఖరీదైన కోరికలేవీ కోరలేదే!

చాలా చిన్న కోరికే?

పుట్టింటికి వెళ్ళాలనుందని అదే చెప్పింది కాని దానికి జవాబుగా వద్దంటాడా!

ఏమండి? ఎందుకు వద్దన్నారో చెప్పండి! భ్రమరాంబ అసలే పిన మనిషి తనకి కావలసిన సమాదానం రాబట్టుకోవటం తన పని అయ్యేదాకా భీష్మించుకు కూర్చోవటం ఆమెకి తెలుసు

నిజానికి ప్రభురాం అలవాటు ప్రకారం స్నానం పానం అయితేగాని ఏదీ పట్టించుకోడు కానీ భ్రమరాంబ పుట్టింటికి వెళ్తానని అడగటంతోటే అతని అలవాటు మారింది

ఎందుకా! నాకు వండి పెట్టే దిక్కుండదు!? అన్నాడు కోపంగా

హోటల్లో తినండి విసురుగా అంది

హోటల్ తిండి నా ఒంటికి పడదు పైగా లేనిపోని జబ్బులు అంటుతాయి అయినా యిప్పుడు ఎల్లలు వృద్ధిలోకి వస్తున్నారు నాకే చూడ ముచ్చటగా వుంది వాళ్ళు నీతో వస్తే చదువు సంధ్యలుండవు అడ్డు పుల్ల వేసాడు

పోనీ ఎల్లల్ని మీ దగ్గరుంచుకోండి నే వెళ్ళొస్తాను నిశ్చయంగా అంది

వాళ్ళకి స్నాన పానాలు ఎవరు చూస్తారనుకున్నావు! అయినా ఇప్పుడంత అర్థాంతరంగా పుట్టింటి మీద ఎందుకింత ద్యాస పుట్టింది? నిష్కర్షగా అడిగాడు ప్రభురాం

ఎన్నిసార్లు చెప్పాలి మా వాళ్ళందర్ని చూడాలనుందని మీకిష్టం లేదని చెప్పేయొచ్చుగా ఎందుకిన్ని అడ్డు మాటలు చెపుతారు ఏడ్పే ధోరణిలో అంది భ్రమరాంబ

నువ్వేడిస్తే నేను కరిగిపోతా ననుకున్నావా! ఇదిగో చెబుతున్నాను నువ్వు వెళ్ళటాన్కి వీల్లేదు అని చెప్పేసి వడివడిగా గదిలోకి వెళ్ళి బట్టలు విడిచి లుంగి కట్టుకుని పెరట్లోకెళ్ళి స్నానం చేసాడు

కాఫీ కోసం పెళ్ళాంని కేకేయబోయి వంటింట్లోకి వెళ్ళి కాఫీ కలపాలనే ప్రయత్నంలో చేయి కాల్చుకున్నాడు

భ్రమరాంబ ఆ ఛాయలకే రాలేదు

ఎంతైనా ఆడదానికి అలుక సహజం

ఆ అలుకే వారిద్దరి ప్రక్కల్ని కూడా వేరు చేయించింది

రెండు మూడు రోజుల్లో తనని భర్త కనికరించి కోరిక తీరుస్తాడని ఎదురు చూసిన భ్రమరాంబకి

# "పేద" పెన్నిధి

అలనాడు
హర్షవర్ధనుడు
పేదలకు అన్నదానాలు చేశాడు
అశోకుడు
అట్టడుగు వారికోసం
బావులు తవ్వించాడు చెట్లు నాటించాడు.
కుంఫినీ వారు
ఫ్యాక్టరీలు స్థాపించి
కూలీ నాలీని బ్రతికించారు
ఇందిరమ్మ
బ్యాంకు ఋణాలిచ్చి
దరిద్రాన్ని ఓ కాపు కాచింది!
చరిత్రలో పేదల పేరు
చెప్పుకోకుండా
మన గలిగిన మొనగాడెవ్వడు?
పేద పెన్నిది లేకుండా–
ప్రభుత్వ పరమపద
సోపానాన్ని అధిరోహించి
పదవి సన్నిధి పొందిన నాయకుడెవ్వడు?
మానవ పరిభాషలో
పేద పదం లేకుండా
పేదతనాని కి మోక్షం
ప్రసాదించే–
ఏకాదశ దైవం –
కలికాలంలో
అవతరించే రోజెన్నడో!?

– సాలగ్రామ్

# లోగుట్టు

నైరాశ్యం చీకటిలా వ్యాపించింది

భర్తతో మాట్లాడాలంటేనే ఆమెకి కిట్టడంలేదు

ప్రభురాం కూడా కాఫీ కలుపుకోవటం స్వయంగా వడ్డించుకొని తినటం చేస్తున్నాడు

ఎల్లలకి వీరిద్దరి ధోరణి విచిత్రంగా తోచింది

ఎవరికి వారినే కారణం ఏమిటని ప్రశ్నలతో వేధించి సతాయించసాగారు వారికి బదులివ్వటాన్కి వారిద్దరి తల ప్రాణం తోకకి వచ్చేది

అప్పుడప్పుడు భ్రమరాంబ ప్రభురాంల చూపులు ఢీకొనేవి అందులో పంతం పట్టుదల కనిపించేవి

ఈ కోరిక తీర్చటాన్కి మీకింత అహంకారమా అన్నట్టు చూసేది భ్రమరాంబ

భర్త వెళ్ళద్దంటే ఊరుకోకుండా నీకింత పట్టుదలా మీసం మెలి వేసి అనుకునేవాడు ప్రభురాం

వారిరువురి నడుమ మౌనం తన ఇష్ట రాజ్యంగా పరిపాలించసాగింది

ఇలా పది రోజులు గడిచాయి

ఒక రోజు ఆపీసులో పని ఒత్తిడి ఎక్కువై అరింటిదాకా ఉండిపోయాడు ప్రభురాం

సాయంత్రం పోస్టులో ఒక ఉత్తరం వచ్చింది ప్రభురాంకి

చదవసాగేడు

బాబూ!

అల్లుడూ ఆశీర్వదించి వ్రాయునది ఉభయకుశలోపరి ముఖ్యంగా వ్రాయునదేమంటే అమ్మాయిని చూసి చాలా కాలమైంది గతంలో నేను స్వయంగా నిన్ను అమ్మాయిని పంపమని అడిగినా నువ్వు చూద్దాం అని ఊరుకున్నావు పోనీ భ్రమరాంబ అడిగినా సరే కాదని కొట్టి పారేసావుట అదే వ్రాసింది ఒకసారి పంపిస్తే ఏం పోయేది? నాకేమో వృద్ధాప్యం మీదబట్టం వల్ల కూతుర్ని మాటి మాటికి చూడాలని వుంటుంది పోనీలే అమ్మాయిని పంపిస్తే నీకు యిబ్బంది అని నేను గ్రహించాను అందుకే ఒకటి నిర్ణయించుకున్నాను నేను మీ అత్తగారు, మరదలు మాణిక్యం మీ పెద్ద వదినగారు చిన్న వదినగారు కూడా వాళ్ళ ఎల్లలతో సహా వద్దామని నెల్లాళ్ళుండామని అనుకుంటున్నాం వాళ్ళిద్దరూ భ్రమరాంబని చూడాలనే వారం క్రితం వచ్చారు అందుకే భ్రమరాంబని పంపిస్తావనుకున్నాను కానీ నువ్వు పంపించేలా లేవని భ్రమరాంబ ఉత్తరం రాస్తే నేనీ నిర్ణయ్యానికి వచ్చాను మేమందరం కలిసి రేపు వచ్చే నెల పదవ తారీఖున బయలుదేరి వస్తున్నాం వీలైతే స్టేషన్‌కిరా!

ఇట్లు
రామజోగయ్య

ఉత్తరం చదవగానే గుండె దడదడలాడిపోయింది ప్రభురాంకి

ఇంతదాకా ఓ సమస్య!

ఇప్పుడొక సమస్య!!

భ్రమరాంబ తండ్రికి వుత్తరం వ్రాసిన సంగతి తెలిసి ఒళ్ళు మండిపోయింది ప్రభురాంకి

రుమాలుతో ముఖానికి పట్టిన చెమటని గబ గబ తుడుచుకొన్నాడు

మామగారు ఎంత మంచివారో అంతటి మూర్ఖులు!!

ఇంతదాకా ఎప్పుడూ వుత్తరం వ్రాయలేదు తనకి వస్తున్నట్టు వ్రాసాడంటే తప్పనిసరన్నమాట!!

మామగారు ఒక్కరూ వచ్చి కూతుర్ని చూసిపోతే తనకి ఏ ఇబ్బంది ఉండేది కాదు కూరనారల ఖర్చులకి పెద్ద బాధ పడాల్సిన అవసరం లేకపోవును!

మొత్తం మామగారి కుటుంబం అంతా దిగితే వానరమూక వాలినట్లవుతుంది

మరదలు మాణిక్యానికి సినిమాల పిచ్చి జాస్తి!

ఎన్ని షోలుంటాయో అన్నీ చూస్తుంది బాల్కనీ టిక్కెట్ కొనిపించి మరీ!

పెద్ద చిన్న వదినగార్లిద్దరికీ షాపింగుల పిచ్చి చీర్ల కోసం రక రకాల షాపులు తిప్పి చంపుతారు అంతే కాక వందో రెండొందలో సర్దమని

సతాయిస్తారు

ఇంక అత్తగారి నాలిక్కి తెలీని రుచి లేదు పిండి వంటలనీ పాల కోవాలని చెప్పి తన పచారి కొట్లో పద్దుని ఆంజనేయుడి తోకంత పెంచుతుంది

ఎల్లుల అల్లరి సరేసరి

పోనీ ఏది జరిగినా ఏమైనా ఒక రోజు రెండు రోజులో అయితే ఎలాగో తట్టుకోగలడు

కానీ నెల్లాళ్ళు అంటే ముప్పై రోజులు

ఇవన్నీ ఆలోచిస్తుంటే ప్రభురాం పిచ్చి కుక్క కరిచిన వాడిలా మరింత ఎచ్చెత్తిపోయాడు

తనెంత పొరపాటు చేసాడు

భ్రమరాంబని మొదటే పంపేస్తే యింత గొడవ వచ్చి పడేది కాదు

ఒక్క అయిదు వందల్తో సమస్య గట్టెక్కేది!

కానీ యిప్పుడు వాళ్ళ రాక తన గుండెల్లో తుఫానుని సృష్టించక మానదు!

అయినా యిప్పటికి మించిపోయిందేమి లేదు

ఇంకా వాళ్ళు దిగటానికి పది గంటల సమయం వుంది

ఈలోగా భ్రమరాంబనే పంపేయాలి!

ఈ ఉత్తరం విషయం భార్యతో అంటే పరిస్థితి తలక్రిందులవ్వచ్చు కారణం తన వాళ్ళు తనింటికి వస్తున్నారన్న ఆనందంతో మరి వెళ్ళనని మొండికేస్తుంది అందువల్ల చెప్పనేకూడదు

అలా నిశ్చయించుకున్న మీదట ఇంటికి వెళ్ళగానే భార్యతో ఎలా ప్రారంభించాలో నిశ్చయించుకున్నాడు ప్రభురాం భ్రమరాంబా! నిన్ను బాధ పెట్టాను క్షమించు అన్నాడు యింటికి చేరగానే భార్యకెదురుగా కూర్చుని

బియ్యంలో రాళ్ళేరుతున్న భ్రమరాంబ చివ్వున తలెత్తి భర్త కళ్ళల్లోకి చూసింది

ఏ ఆడదానికయినా తన వాళ్ళని చూసుకోవాలని వుంటుందని నాకు బాగా ఆలోచించగా తెలిసింది ఆఫీసుకెళ్ళాక బాగా ఆలోచించాను ఈరోజు నిన్ను మీ పుట్టింటికి పంపడానికి నిశ్చయించుకున్నాను నేనీ నాల్గు రోజులూ ఎట్లాగో గడుపుకుంటాను అని బాధ ధ్వనించేలా పలికాడు ప్రభురాం

మీ ప్లాన్ నాకర్థమైంది అంది కటువుగా భ్రమరాంబ

ష్లానా నిష్ఠూరంగా చూసాడు ప్రభురాం

ఔను! మీతోటి ఉద్యోగి ఎవరో బాగా ఆలోచించి మీకు సలహా ఇచ్చాడు మీ శ్రీమతిని పుట్టింటికి పంపేస్తే కలిసి హాయిగా మందు కొట్టొచ్చని కులాసాగా ఏ అమ్మాయితోనైనా గడపవచ్చని ఎందుకింత బుద్ధి తక్కువ ఆలోచన చేసారండి అని చివాట్లు పెట్టి వుంటాడు! ఔనా అందుకే మీరింత అకస్మాత్తుగా మారిపోయారు! లేకపోతే మీకు నేను పుట్టింటికి వెళ్ళటం యిష్టం లేనే లేదు! అంది నిష్ఠూరంగా

కథ అడ్డం తిరుగుతోందని భయపడ్డాడు ప్రభురాం! అందుకే పచ్చి వెలక్కాయ నోట్లో పడ్డట్టు యిబ్బందిగా కదిలాడు భ్రమరం! ఎంత అపార్థం చేసుకున్నావు! ఏనాడైనా సిగరెట్ కాల్చటం చూసావా! నువ్వు లేకపోతే యిబ్బందిగా వుంటుందని అనుకున్నానే కాని నిన్ను పంపటంకి మరే అభ్యంతరం లేదు అని సముదాయించే పద్ధతి చేపట్టాడు

మరి నేను వెళ్తే పిల్లల చదువులు మీ తిండి భర్త మాటలు భర్తకే అప్పగించింది

అబ్బ ఏదో ఆవేశంలో అన్నానే కాని యిప్పుడు అవన్నీ ఎందుకు? ప్లీజ్ ఫర్‌గెటిట్! నువ్వు వెళ్ళడానికి నా అనుమతి యిస్తున్నాను ఏమంటావ్!? అని బుజ్జగింపులా అడిగి లాలనగా చూసాడు ఆమె వైపు

ఇంకా ఏమిటంటాను మీ ఆజ్ఞ పాటిస్తాను అని నవ్వేసింది భ్రమరాంబ

హాయిగా ఊపిరి పీల్చాడు ప్రభురాం

నీలి మబ్బులు ఆకాశంలో మటుమాయమై నిర్మలతకి ఆస్కారం యిచ్చినట్లు సమస్యల చిక్కు ముడి విడి తేలిగ్గా అయింది ప్రభురాం మనస్సు

మర్నాడు ఉదయం

భ్రమరాంబ బట్టలు సర్దుకుంది

ఎల్లులు తయారై రైలెక్కడానికి ఉత్సాహం ప్రదర్శిస్తున్నారు ఏమండీ! నెల్లాళ్ళుండి రావచ్చా లేక మళ్ళా వెంటనే రమ్మని ఉత్తరాల మీద ఉత్తరాలు వ్రాస్తారా! మొదటే కండిషన్ పెట్టింది

నీ యిష్టం భ్రమరం!! మీ వాళ్ళందరితో కులాసాగా గడిపి రా! ఆమె యిష్టానికి వదిలి పెట్టాడు ప్రభురాం

ప్రభురాం భార్య ఎల్లల్ని దిగబెట్టటానికి ఆయత్తమౌతుంటే ప్రక్కింటి అమ్మాయి నీలిమ వచ్చింది

హల్లో ఆంటీ! ప్రయాణమా! పుట్టింటికా! మళ్ళా ఎప్పుడు తిరిగి రాక! స్టేషన్‌కి వచ్చేదా! రావటంతోటే ప్రశ్నల పరం పరతో పలుకరించింది

పుట్టింటికే నెల్లాళ్ళుండి వస్తాను స్టేషన్‌కి రా! ఏమండి టైం దగ్గర పడింది పదండి తొందర చేసింది భ్రమరాంబ

ప్రభురాం పిల్లలు ఓ రిక్షాలో నీలిమ భ్రమరాంబ మరో రిక్షాలోనూ బయలుదేరారు

స్టేషన్ చేరారు

"రైలు రావటానికి యింకా రెండు గంటలు లేటు అన్న విషయం తెలుసుకుని విసుక్కున్నాడు ప్రభురాం

రైల్వే వాళ్ళ మీద గొంతుదాకా కోపం వచ్చింది

ఎంత త్వరగా రైలొచ్చి తన భార్య పిల్లల్ని మోసుకెళ్తుందన్న ఉద్విగ్నంగా ఉన్నాడు

ఏమండీ! పదయింది! పాపం! మీకాఫీసుకి టైం అవుతోంది కదా! మీరెళ్ళిపోండి నన్ను నీలిమ ఎక్కిస్తుంది అంది భ్రమరాంబ ప్రభురాం విసుగ్గా ఉండటం చూసి

ఆఁ అయితే నీలిమా! నువ్వు వీళ్ళని ఎక్కించి రామ్మా! నే వెళ్తాను అని తను తీసిన టిక్కెట్లని యిచ్చి జాగ్రత్తని హెచ్చరించి వెళ్ళిపోయాడు ప్రభురాం

భర్త వెళ్ళిన రెండు క్షణాలకి నీలిమ చేతులు పట్టుకుని అంది భ్రమరాంబ థాంక్సు నీలిమా! నీ మేలు మరువ లేను

నేను చేసిందేముంది ఆంటీ! మీ నాన్నగారు వ్రాసినట్టుగా ఓ ఉత్తరం అంకుల్‌కి పడేసాను అంతేగా అని నవ్వేసింది నీలిమ

ఆ నవ్వుకు తన నవ్వు జత చేసింది భ్రమరాంబ □

